# కృతఘ్నుడు ★

రచన :
"పూలతోట"

నేడు వెంకటాచలం మద్రాసు కంతా అంత గొప్ప డాక్టరనిపించు కొన్నాడంటె; అనేక చోట్లనుండి రోగులు అతని కొఱకు వస్తున్నారంటె! గాంధీ మహాత్ముని పేరు మోస్తరు వెంకటాచలము పేరు మద్రా సంతా ప్రాకిపోయినదంటె; ఇంతకి అతడు ఏల అల అయ్యాడంటె, కారణము లక్ష్మమ్మ అనే వ్రాయాలి.

ఇఱువది సంవత్సారలకు మునుపు లక్ష్మమ్మ భర్తతో సహా కాశికెళ్ళింది సంతానము కోసము. గుడికి ఫర్లాంగు దూరములో మూడేండ్ల బాలుడు అమ్మా....అమ్మా.... కానీ ఇవ్వండి; బాబు....బాబు....కానీ ఇవ్వండి అంటు తీర్థ యాత్రికులను అడుగుతూ ఉంటె లక్ష్మినారాయనా అని పిలిచింది. ఆశతో వాడు పరిగెత్తూవచ్చాడని ఆ బాలుని మొహము చూసి గొప్పింటి పిల్లోడేమోననీ మీ దేవూరు అని ప్రశ్ని వేసిందని....వాడు తెలియదన్నాడని....మీ అమ్మ; నాన్న....ఎక్కడున్నారని...చచ్చి పోయినారని....మూడేండ్ల కంత ఇంత చక్కగా మాట్లాడుతున్న బాలుని లక్ష్మమ్మ భర్త రామయ్యచూసి నీవారు ఎవరు లేరా అన్నాడని....లేరన్నట్లు తల తిప్పాడని.... మాతోవస్తావా....వస్తానని ఉత్సాహముతో అన్నాడని.... ఏపని చేస్తావని ప్రశ్నిస్తే....చదువుకోవాలని ఇష్టంగా ఉంది....లక్ష్మీ ఈడురావడము ఇష్టమేనా....ఇష్టమన్నటు కళ్ళతో చెప్పిందని లక్ష్మమ్మ చనిపోయేముందు నాతో అన్నది. నేను కాశీలో జరిగిగ ఈ సంఘటన కళ్ళార చూడలేదు; కావుననే "అని", "అని" అంటూ ఉపయోగిస్తూ వచ్చాను.

రామయ్య ఆదర్శాభిప్రాయాలు కలవాడవంటచే; ఆ బాలుని ఇంకోసారి చూసి; ఆముచ్చటైన మాటలు విని; ఆ బాలుని ఆశయాలు తెలుసుకొని వీడెందుకు గొప్పవాడు కాకూడదు అని....ఇంకెన్నో విధాల యోచించి స్వగ్రామము పాకాలకు పిల్చుకొచ్చాడు.

"వెంకటాచలం" అని ముచ్చటగా ఆ బాలునకు పేరు పెట్టి ఆదంపతులు అల్లారు ముద్దుగా పెంచుకోసాగారు....ఏమమ్మా లక్ష్మమ్మ బిడ్డలకోసము కాశికెళ్ళి బిడ్డనె పట్టుకొచ్చేసావంటె....అంత ఆ ఈశ్వరానుగ్రహము అనేది. మాబిడ్డ దత్తుకివ్వడానికి తయారుగా ఉంటె కాశికెళ్ళి ముష్టివాన్ని పట్టుకొచ్చారని కొందరు బంధువులు మూతి విరుచుకొన్నారు.

ఐదేండ్లు నిండడంతోటి వెంకటాచలాన్ని బళ్లో వేశారు. అతని బుద్ధికి ఎలిమెంట్రీ స్కూల్ ఉపాధ్యాయులంతా అచ్చెరవొందారు. పెంపుడు దంపతుల సంతోషానికి మేరేలేదు ఈలానె పదునారు సంవత్సరాలకంతా పస్టుమార్కులతో చిత్తూరు బోర్డు హైస్కూల్‌నందు S. S. L. C. కృతార్థుడయ్యాడు.

నిన్న బాగున్నమనిషి నేడులేడన్నట్లు రామయ్య హటాత్ మరణంకు గురి అయ్యాడు. లక్ష్మమ్మ పాతిక లక్ష రూపాయిలకు అధికారిణి అయింది. అంత ఆస్తిని చూసుకోవడము ఆమెకు కష్టంగా ఉండేది. ఏంరా నాయనా "వెంకా" ఈ ఆస్తిని నేను మోయలేను. నీవేమో మద్రాసులో ఉంటావు నాకీడ ప్రొద్దుపోవడము లేదు అంటె....నాకు అలానె ఉందమ్మ....అయినా చదువుకోవాలన్న ఆశక్తి ఎక్కువగా ఉందమ్మా—

నీకు చదువెందుకు; ఉన్న ఈ ఆస్తితో; చదువుకొన్న చదువుతో కాలిమీద కాలేసుకొని ఉండచ్చుగా అంటె.... వర్షమొస్తే సరిపోయింది; లేకపోతే పొస్తు మన రాయలసీమలో....నాన్నమాట మర్చిపొయావా అమ్మా ఎంత ఆస్తి ఉండి ప్రయోజనము లేదని; చదువుంటె ఏ బెంగా లేదని చెప్పేవాడు [కదమ్మా....నేను M. B. B. S. చదవాలని నాన్న ఎంతో ఉబలాట పడేవారు కదమ్మా. అని వెంకటాచలము చెప్పేవాడు] ఈలా సెలలకు వచ్చినప్పుడంతా; చదువుచాలని లక్ష్మి; చదవాలని వెంకటాచలముకు చర్చజరుగుతూ ఉండేది.

ఏది ఏల అయితే ఏంగాని....వెంకటాచలము మొదటి తరగతి అందు మద్రాసు పచ్చి అప్ప కాలేజియందు ఇంటర్ సెకండు గులపులో నెగ్గాడు. మెడికలు కాలేజిలో

(తరువాయి 17 వ పేజీ)

(12 వ పేజీ తరువాయి)

సునాయాసంగా సీటు దొరికింది వెంకటాచలంకు మెడికల్ కాలేజిలో చేరడంతోటి మన కథా నాయకునియందు నూతన జీవితము ఏర్పడ్డది. మునుపువలె జుబ్బాపంచె వేయడంలేదు. సూట్ వేస్తున్నాడు. దేవునివద్ద పూలన్న తప్పు తుందేమోగాని అతని నోట్లోమాత్రము సిగరేటు తప్పదు. ఎన్ని సిగరేట్లు త్రాగుతున్న; ప్రతి సినిమాకు వెళ్లితున్నా; రెండు మారులు వేశ్యాగృహాలకు; వెళ్లి న మొదట సంవత్సరము ఎక్కువ మార్కులతోనె నెగ్గాడు.

వెంకటాచలం మద్రాసులో ఎప్పుడేమి చేస్తున్నా లక్ష్మమ్మకు ఎవరిమూలానన్న తప్పక తెలుస్తుండేది. రెండు మారులు వెంకటు వేశ్యాగృహాలు కెల్లాడని తెలియుటతోనే ఆవిధవ ఏలా విచారించిందో ఇచ్చట తెలపలేను. శలవుల్లో వెంకటు పాకాలకు వచ్చినప్పుడు నీవు నీదుర భ్యాసాల మానుతానని ప్రయాణము చేయ్యి అని కన్నితోటి అంది లక్ష్మమ్మ. ఆకన్నీరు యువకుని హృదయాన్ని కరిగించి ఉంటుందనుకొంటా, వెంటనే అతను ఆమె కాళ్ళపైబడి నేనిక ఎట్టి దురభ్యాసాలు చేయను తల్లీ అని ఏడ్చేడు అతని కన్నీరు లక్ష్మిపాదాలు కడిగింది.

వెంకటాచలము డాక్టరుకోర్సు రెండో ఏడు చదువుతున్నాడు. రూముమార్చాడు; స్నేహితులనువీడాడు; సిగరేట్లు విడిచాడు. వేశ్యలను అసహ్యించు కొన్నాడు. ఇప్పుడతను ఉంటున్న కొత్తరూమ్ ఎదురు సీతారాం అనె హైకోర్టు అడ్వకేటు ఉన్నాడు. అతనికు సంతానములేదు అన్నకూతురు పెంచుకుంటున్నాడు ఆమెగారి పేరు నళిని. ఆమెగారు అంత లందగత్తె కాదనడానికి వీలు లేదు. ఆమెను గూర్చి కొందరు ఒక విధంగా చెప్పుకుంటుంటారు. దానిని వ్రాయక పోవడమురచనియిత తప్పుకాదు. ఏ విషయంగాని పూర్తిగా నిజము తెలిసిన తర్వాత వ్రాయాలిగాని త్రోవన పొయేవారి మాటలు విని ఆవి మీకు తెలిపి; మిమ్ము నొప్పించడము భావ్యముకాదు. వెంకటాచలం; నళిని ప్రణయ ఘట్టం ఏలా మొదలు పెట్టబడిందో నేను చూడలేదు. కంటి చికిత్సకొరకు నేను మద్రాసు కెళ్ళి ఉన్నప్పుడు వారిద్దరు ఏకాంతంగా కల్లుకొవడము మాత్రము చూసాను.

**పేప్రిన్**

దెబ్బలు, దురద, తామర, ఎక్జిమా, గజ్జి, సుఖ వ్యాధులవలన కలిగిన పుండ్లు, తేలుకుట్టు, మూలశంఖ, కాల్పులు మొదలైనవాటిని అద్భుతంగా నివారణ చేస్తుంది కొత్తచర్మం త్వరగా వచ్చేటందుకు సహాయపడుతుంది. ప్రతి ఇంటా తప్పనిసరిగా డాక్టరులా వుండితీరాల్సిన ఔషధం.

¼ ఔ. సీసా అణాలు 9. ½ ఔ. సీసా రు. 1.

**హోత్రేశిన**

అతిసారానికి, జిగట, రక్తవిరోచనాలకి
అద్భుతమైన ఔషదం,
అతిసారం, జిగట, రక్తవిరోచనాలు, వాంతులు, జబ్బువల్ల వచ్చిన జ్వరం వీటిని తగ్గించును.
అసాధ్యమైన జబ్బులన్నీ ఈ మందుకి సాధ్యమౌతాయి.

6 మాత్రలు గల పేకెట్ 6 అణాలు.

**క్యాప్సినాల్**

దగ్గు, రొంపల్ని అశ్రద్ధగా చూడకండి.
ఎందుకంటే ఊపిరితిత్తులలో రకరకాల వ్యాధుల్ని తీసుకొస్తుంది. అలా రాకుండా 'క్యాప్సినాల్' సహాయపడుతుంది.

దగ్గులు, రొంపలు, ఇన్ఫ్లుయన్జా మొదలైన వ్యాధుల్ని నివారణ చేస్తుంది.

6 మాత్రలు గల పేకెట్టు 4 అణాలు.

4 ప్యాకట్లకు తక్కువ వి. పి. లో పంపబడదు.

అన్ని షాపులలో దొరుకును.

ధి లస్టర్ మ్యానుఫాక్చరింగ్ కంపెని,
చిక్పేట, బెంగుళూరు సిటీ.

ఇప్పుడు వెంకటాచలంలో అనేకమార్పులుకలిగాయి. M. B. B. S. డిగ్రీ చేతికొచ్చింది. పదివేల రొక్కము బంగళా, కారులో; వచ్చిన నళినిగారిని భార్యగా స్వీకరించాడు. యింతవరకు క్షేమముగానె జరిగింది. ఇంతకు ఒక విషయ యేమిటంటె లక్ష్మివున్న ఆస్తినంత వెంకటాచలముకు దర్జాగా హెచ్చించి ప్రస్తుతము నలభై రూపాయిలు అద్దెకొచ్చేయిల్లు పూరిగుడిసె మిగిల్చుకొంది.

వెంకటాచలము "నరింగ్స్‌హోమ్" మద్రాసులో తెరచి చురుకైన వాడగుటచే బాగా డబ్బు గడిస్తున్నాడు. లక్ష్మమ్మకు దమ్మిడీ పంపి కారగడు; కార్డుముక్కన్నా వ్రాయటము లేదు. అయిన లక్ష్మమ్మ ఏదో పెద్దపని ఉన్నట్లు నాచేత వారానికి రెండు ఉత్తరాలన్న రాయించి డాక్టరుకు పంపుతుండేది. రిప్లైకార్డు రాయించింది; రిజిష్టర్ చేయించింది కాని వెంకటాచలమునుండి బదులు మాత్రమురాలేదు. నేనే మద్రాసు కొస్తానని లక్ష్మి జాబు వ్రాసితే ఇచ్చట ఆరోగ్యము సరిపడదు అచ్చటనే ఉండు అని జాబుమాత్రము డాక్టరు వద్దనుండి వచ్చింది.

లక్ష్మమ్మ టైపాయిడ్ జరంతో బాధపడ్తూ ఉంది ఆమెను కన్నతల్లిలా పదుహైదు దినాలు ఆమెదగ్గరే ఉండి ఆమెకు సపర్యలు చేసింది-నాభార్యయే! పదునైదు దినాలలో వెంకాటాచలంకు ఐదుటెలిగ్రాములిచ్చాను ఒక దానికి బదులు....సున్నా. పదమూడో దినము నిన్ను మీ అమ్మ కలువస్తూ ఉంది. ఆఖరు ఘడియలలో నన్నా ఆమెకు కనపడు అనిటెలి గ్రాముయిస్తే దానికి బదులు రాలేదు; మనిషి రాలేదు. మరనావస్తలోనున్న తల్లిని చూడడానికన్న రాలేదు ఆ వెంకడు అని ఇరుగుపొరుగు తలోమాట అనుకొన్నారు, పదునైదో దినము మీతల్లి చనిపోయింది తలకొరివి పెట్టడానికైన రా అని టెలిగ్రాముకు బదులు నేను ఆమెకు సొంత బిడ్డనుగాదు. కులాలు వేరే ఏమో! నీవు ఇన్ని దినాలు ఆమెకు చేసిన సేవకు తేంక్సు అని బదులు వ్రాశాడు "ఆ కృతఘ్నుడు" వెంకటాచలము ఇచ్చిన బదులు నాకు నాభార్యకు తప్ప ఇతరులకు తెలియదను కొన్నాను. గాని అది ఏలా ఎగిరిందోగాని పాకాల అంత పొక్కిపోయింది. ఎవరు చూసినా కృతఘ్నున్ని ఇష్ట మొచ్చినట్టు; ఆడిపోశారు. అంతమంచి వెంకటాచలాన్ని అతని భార్యయే ఆలాచేసి ఉంటుందని....ఇంక ఎన్నో....ఎన్నో అతనిని గూర్చి గ్రామవాసులు చెప్పక పోయినారు. ఎమైతే ఏంగాని అతన్ని గ్రామవాసులందరు కృతఘ్నుడని తేల్చారు.

ఒక నెల గడచిన తర్వాత డాక్టరునుండి ఐదు వందలు మణియార్డరుద్వారా నా కందింది. అందు ఆ డబ్బు లక్ష్మమ్మకు నేను చేసిన సేవకు పంపాడని వాడు వ్రాశాడు. కాని నేను దానిని పుచ్చుకొనక మరునాడే ఆ ఐదు వందలు వారికే పంపేశాను. లక్ష్మమ్మ చనిపోయేముందు నా భార్య ఆమెకు చేసిన ఉపచారాలకు నా భార్యకు యిల్లు యిచ్చింది. ఇప్పుడా ఐదు వందలు తీసుకొంటె నన్ను మీరు కృతఘ్నుడని అనరా!

కథాంజలి

విడిప్రతి 0-4-0

సం॥ చందా 4-0-0

(ప్రత్యేక సంచికలతో సహా)

అన్ని హిగ్గిన్ బాదమ్స్ బుక్ స్టాల్సులోనూ దొరుకును.

